ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

సోమవారం, జులై 06, 2026

# సిద్ధిపేట గల్లీలో హరీశ్‌రావు చిర్రగోనె ఆట..

## సోషల్ మీడియాలో వీడియో చూస్తే పబ్లిక్ అంతా ఫ్లాట్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** ఎప్పుడూ ఫుల్ బిజీ గా ఉండే బీఆర్ఎస్ రాజకీయాల్లో సీనియర్ లీడర్, ఎమ్మెల్యే హరీశ్ రావు తాజాగా తన సిద్ధిపేట టూర్‌లో పక్కా లోకల్ ప్లేయర్‌లా మారిపోయారు. గల్లీలో పిల్లలు మన పాతకాలపు ఆట చిర్రగోనె ఆడుతుంటే.. ప్రోటోకాల్స్ అన్నీ పక్కనబెట్టి నేరుగా గ్రౌండ్‌లోకి దిగిపోయారు. చేతిలో కర్ర పట్టుకొని హరీశ్‌రావు చిర్రను గాల్లోకి లేపి కొట్టిన దెబ్బకు అక్కడున్న వాళ్లంతా షాక్ అయ్యారు.. పిల్లలతో కలిసి ఆయన అంత సరదాగా ఆడారు. బచ్చాగాళ్ల ఆనందానికి అవధులు లేకుండా. దీనికి సంబంధించిన వీడియోను హరీశ్‌రావు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. "గ్రామీణ ప్రాంతాలు అంతరించిపోతున్న ఇలాంటి ఆటలను కాపాడుకోవాలి.. ఇంతకీ ఈ ఆట పేరు ఏంటో చెప్పండి?" అని అడిగారు. దాంతో నెటిజన్లు "ఖతర్నాక్ సార్, మా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తొచ్చాయి" అంటూ కామెంట్ల వర్షం



కురిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్‌లో తెగ వైరల్ అవుతోంది.



కాళేశ్వరం పాపాన్ని అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలి.. కేసీఆర్, కేటీఆర్‌లపై పొంగులేటి ఫైర్ 2



ఓ వైపు రైతు మొగులు దిక్కు చూస్తుంటే.. మరోవైపు లక్ష క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోతున్నయి : కేటీఆర్ 2



జకార్తాలో మోదీకి అరుదైన గౌరవం.. స్వయంగా వచ్చి ఆహ్వానించిన ఇండోనేషియా అధ్యక్షుడు 2



"బారాత్‌లో వరుడి ఓవరాక్షన్.. పిల్లను దించేసి ప్యాకప్ చెప్పిన మామ!" 3

# బల్దియా ఖేల్ ఖతం..

# 'క్యూర్' జమనాకు వెల్కమ్!

- రేవంత్ సారు ఖతర్నాక్ ప్లాన్..
- గ్రేటర్ వాసులకు పూనకాలే!
- జిందాబాద్ హైదరాబాద్..
- మూడు ముక్కలాట బంద్.. ఇక సింగిల్ విండో దందా!
- దశాబ్దాల ముసల్దాని చట్టానికి రాంరాం
- ఉమ్మడి పాలన కోసం 'క్యూర్' ముసాయిదా ...

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:**

హైదరాబాద్ వాసులకు పూనకాలే భాయ్! దశాబ్దాల నాటి ముసల్ది బల్దియా చట్టానికి రాంరాం చెబుతూ, ఊరుమ్మడి పాలన కోసం రేవంత్ సర్కార్ కిరాక్ ప్లాన్ వేసింది. జీహెచ్‌సీసీ, ఎంబీసీ, సీఎంసీ.. ఈ మూడు కార్పోరేషన్లను కలిపి గ్రేటర్ హైదరాబాద్‌ను ఒక్కటి చేయబోతున్నారు. దీనికోసం 'క్యూర్' 2026 ముసాయిదా బిల్లును మార్కెట్లోకి వదిలారు..

ఈ కొత్త చట్టంలో 43 అధ్యాయాలు, తొమ్మిది షెడ్యూళ్లు పెట్టి ఫుల్ ప్యాకేజీ రెడీ చేశారు. ఈ ముచ్చటపై మీకేమన్నా డౌట్లు ఉన్నా, సలహాలు ఇయ్యాలనుకున్నా జూలై 24 దాకా టైం ఉందట. జల్దీ



చూసి మీ అభిప్రాయం చెప్పేసేయండి బాస్..ఇక వార్తలోకి వస్తే...

### రాత్రంతా ధూమ్ ధామ్.. నైట్ ఎకానమీకి జై!

ఇగ నైట్ లైఫ్ ఇష్టపడేటోళ్లకు పండగే భాయ్! నగరంలో కొన్ని ఏరియాలను 'నైట్ ఎకానమీ జోన్లు'గా మార్చబోతున్నారు. రాత్రంతా బిజినెస్‌లు నడుపుకోవచ్చు, తిరగొచ్చు, తినొచ్చు.. ఫుల్ ఎంజాయ్ చేయొచ్చు!

### అడ్డగోలు కట్టడాలు కడితే.. 'హైడ్రా'తో గుద్దుడే!

పర్మిషన్ లేకుండా ఇండ్లు కట్టినా, చెరువులను కబ్జా చేసినా ఇగ నడవదు. 'హైడ్రా'కు ఫుల్ పవర్స్ ఇస్తున్నారు. ఇల్లీగల్ కట్టడాల జోలికెళ్తే 24 గంటల్లో నోటీస్ ఇచ్చి సీజ్ చేస్తారు. పబ్లిక్‌కు డేంజర్ అనిపిస్తే నోటీస్ కూడా ఇయ్యరు.. డైరెక్ట్‌గా తాళం పడాల్సిందే!

### ఒక్కటే పోర్టల్.. సేవలు ఖతర్నాక్!

సర్టిఫికెట్లు, పర్మిషన్ల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగే తిప్పలు తప్పుతాయి. సిటీల ఉండే అందరికీ అన్ని రకాల ఎమర్జెన్సీ సేవల కోసం ఒకే ఆన్‌లైన్ పోర్టల్ తీసుకొస్తున్నారు. ఏ పని ఉన్నా సింగిల్ క్లిక్‌తో ఖతం!

### నో లూజ్ టాక్.. పక్కా ఫుడ్ సేఫ్టీ!

హోటళ్లలో కరాబ్ ఫుడ్ పెడితే ఇగ నడవదు. తిండి విషయంలో పబ్లిక్ హెల్త్ భద్రంగా ఉంచేందుకు ప్రత్యేకంగా 'ఆహార భద్రత, పోషకాహార కమిటీ' వస్తోంది. సిటీలో క్వాలిటీ ఫుడ్ దొరికేలా గట్టి నిఘా పెడతారు.

### క్యూర్ స్మార్ట్ గవర్నెన్స్.. విపత్తులకు చెక్!

వరదలు వచ్చినా, ఏ ముసైబాత్ సిటీని కాపాడటానికి ఒక స్మార్ట్ గవర్నెన్స్ సెంటర్ వస్తోంది. అన్ని శాఖలను అలర్ట్ చేసి జనాలకు ఇబ్బంది లేకుండా చూసుకుంటుంది.

### సందట్లో సడేమియా.. లాభాలు గట్లనే ఉన్నా..

ఇక ఆస్తి పన్ను మాత్రం మార్కెట్ వాల్యూ బట్టి డిసైడ్ చేస్తారట బాస్. పాత సిటీ వాళ్లకు టాక్స్ కాస్త గట్టిగానే తగిలేలా ఉంది. ఖాళీ స్థలాలలో చెత్త వేస్తే కూడా భారీ జరిమానాలు పడతాయ్.. జర భద్రం..ఈనెల 24 లోపు మీ సలహాలు కూడా చెప్పొచ్చు.




# గానసభలో కూచిపూడి డ్యాన్స్ హంగామా..

## తెలంగాణ వైభవంతో కళాకారుల రచ్చ

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 6:** మన తెలంగాణ సంస్కృతిని, జిల్లాల హిస్టరీని కూచిపూడి ఇస్టైల్‌లో చూపించేందుకు స్టేజ్ రెడీ అయిపోయింది. శ్రీ జ్ఞాన సరస్వతి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో, మన తెలంగాణ గవర్నమెంట్ భాష మరియు సాంస్కృతిక శాఖ సపోర్ట్‌తో చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో "తెలంగాణ వైభవం" కూచిపూడి నృత్య బ్యాలే ప్రోగ్రామ్‌ని గట్టిగనే ఆర్గనైజ్ చేశారు. మన తెలంగాణ జిల్లాల సంస్కృతి, ఇక్కడి సంప్రదాయాలు, చారిత్రక వైభవం, ఇంకా మన కళల వారసత్వాన్ని కూచిపూడి నృత్య రూపంలో పబ్లిక్‌కి కండ్లకు కట్టినట్లు చూపించేందుకు గురువు వాణి రమణ గారి శిష్యులు స్టేజ్ ఎక్కి తమ టాలెంట్‌తో రచ్చ లేపారు. ఈ ఖతర్నాక్ ప్రదర్శన ప్రోగ్రామ్‌కి మాజీ ఎమ్మెల్యే అంజనా చౌదరి గారు గౌరవ అతిథిగా విచ్చేశారు. స్టేజ్ మీద పిల్లలు చేసిన క్లాసికల్ డ్యాన్స్ చూసి ఆమె ముచ్చటపడ్డారు. మన తెలంగాణ గొప్పతనాన్ని నృత్య రూపంలో ఇంత అద్భుతంగా చూపించడం చాలా గ్రేట్ అని, గురువు వాణి రమణ ని ఆమె శిష్యులను మనస్ఫూర్తిగా మెచ్చుకున్నారు. ఈ ప్రోగ్రామ్ చూడటానికి సిటీ నలుమూలల నుండి కళాభిమానులు, పెద్దలు గట్టిగనే వచ్చారు. కూచిపూడి స్టెప్పులతో తెలంగాణ వైభవాన్ని స్టేజ్ మీద చూపిస్తుంటే హాల్ మొత్తం చప్పట్లతో మారుమోగింది. మన కల్చర్‌ని కాపాడుకుంటూ ఇలాంటి ప్రోగ్రామ్స్ చేయడం నిజంగా కిర్రాక్ ముచ్చట అని వచ్చిన జనం ఖుషీ అయ్యారు.

# ఓటర్ల సేవలో ఎమ్మెల్యే కాలేరు జోష్.. అంబర్‌పేటలో బీఆర్ఎస్ 'సర్'హంగామా

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 6:** పబ్లిక్ కు ఓటు హక్కు కల్పించేందుకు మన అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ లీడర్‌లు గట్టిగనే రంగంలోకి దిగారు. అంబర్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రేమ్ నగర్, నరేంద్ర నగర్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ల సహాయ కేంద్రాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చేసి స్టార్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సారు ప్రేమ్ నగర్, నరేంద్ర నగర్లో బీఎల్వోలు, బీఎల్ఏలతో కలిసి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్స్‌ని చేతికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ..

"కొంతమందికి ఎన్యుమరేషన్ ఫారాలు నింపడం రాక తిప్పలు పడుతుంటే, వాళ్ల కోసం ఈ సహాయ కేంద్రాన్ని పెట్టి బీఆర్ఎస్ పార్టీ మహిళా లీడర్లు, సీనియర్ నాయకులు దగ్గరుండి ఫారాలు రాసివ్వడం చాలా గ్రేట్" అన్నారు. అంతేకాదు, 2002 కంటే ముందు అసలు వాళ్ల ఓటు ఎక్కడుండే అని ఆన్‌లైన్‌లో వెతికి పట్టుకొని మరీ పబ్లిక్‌కి బీఆర్ఎస్ శ్రేణులు హెల్ప్ చేయడం నిజంగా అభినందించాల్సిన విషయమని మెచ్చుకున్నారు. ఈ ప్రోగ్రామ్‌లో బీఎల్వోలు, బీఎల్ఏలతో పాటు బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ సీనియర్ లీడర్లు పాల్గొని రచ్చ చేశారు.



# అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తెలంగాణ..

# సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

### పర్యాటక రంగంపై సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:**

తెలంగాణను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ దిశగా ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ఇయ్యాల సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యాటక శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.తారామతి బారాదరిని ప్రముఖ పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని, దుర్గం చెరువును పూర్తిస్థాయి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్‌హౌస్‌లను ఆధునికీకరించాలని చెప్పారు. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలని, అక్కడి వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి యాదాద్రి తరహాలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పర్యావరణహిత పర్యాటకానికి ప్రాధాన్యమిస్తూ 'క్యూర్' పరిధిలోని అటవీ భూములను 'ఎకో టూరిజం' కింద అభివృద్ధి చేయాలని సీఎం



సూచించారు. గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలో మరిన్ని ఎకో పార్కులు ఏర్పాటు చేయాలని చెప్పారు.

ఫ్యూచర్ సిటీలోని అటవీ ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు. పాతబస్తీలోని చారిత్రక పురానాపూల్ వంతెనను ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. అవసరమైతే అక్కడి ట్రాఫిక్‌ను మళ్లించి పర్యాటక జోన్‌గా మార్చాలని అధికారులకు తెలిపారు.

# బీజేపీ ఆఫీస్‌లో ముఖర్జీ జయంతి జోష్..

## లీడర్లంతా ఫుల్ ఖుష్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 6:** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, పక్కా జాతీయవాది అయిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి ప్రోగ్రామ్‌ని ఇయ్యాల సిటీ బీజేపీ ఆఫీస్‌లో గట్టిగనే ఆర్గనైజ్ చేశారు. లీడర్లంతా కలిసి ఆయన ప్రసాద్ ముఖర్జీ. ఆయన చూపించిన బాట, ఆయన ఆశయాలు ఇప్పటికీ మనకు ఫుల్ ఇన్‌స్పిరేషన్. దేశం కోసం ఆయన పడ్డ కష్టాన్ని, జాతీయ సమగ్రత స్ఫూర్తిని ప్రతి బీజేపీ కార్యకర్త తన గుండెల్లో పెట్టుకొని పని చేసి చూపించాలి" అని గట్టిగనే చెప్పిండు. ఈ



ఫొటోకి పూలదండలు వేసి, దండం పెట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ ప్రోగ్రామ్‌కి స్టేట్ బీజేపీ జనరల్ సెక్రటరీ ఎన్. గౌతమ్ రావు చీఫ్ లీడర్‌గా వచ్చి ముఖర్జీ ఫోటొకు సలాం కొట్టారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మైక్ పట్టుకొని మస్త్ ముచ్చట చెప్పారు. "ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే నిషాన్ కోసం మన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన గ్రేట్ లీడర్ డాక్టర్ శ్యామ ప్రోగ్రామ్‌లో కమలం పార్టీకి చెందిన పెద్ద లీడర్లు గడ్డం వెంకట్ స్వామి, ప్రేమ్ కుమార్, కన్నె రమేష్, మోత్కుల శ్యామ్ రాజ్, పందిర్ల ప్రసాద్, కన్నా, సూర్య ప్రకాశ్ సింగ్, మూల రవీందర్, కేసరి నర్సింగ్ రావు, శ్రీధర్, బల్వీర్ ఉయ్యగూడ, గరపాటి అనంత రమేష్ ప్రవీణ్, సుభాషిణి, శివాజీ, లక్ష్మణ్, గోవర్ధన్ రెడ్డి, కర్రి రవీందర్ వచ్చి ప్రోగ్రామ్‌ని సక్సెస్ చేసిన్రు.

# గంజాయి తోటలు పెంచితే ఉగ్రవాదుల లెక్కనే చూస్తాం...

## డీజీపీ సీవీ ఆనంద్ వార్నింగ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** రాష్ట్రంలో గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు గట్టి కార్యాచరణ తయారు చేస్తున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో కొత్త పోలీస్ స్టేషన్‌ను ఆయన ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడతా.. ప్రతీ పోలీస్ ఆఫీసర్ డ్రగ్స్ పైన గట్టిగా ఫైట్ చేశారు. "రాష్ట్రంలో గంజాయి సాగు చేసేటోళ్లను ఉగ్రవాదుల కంటే ఘోరంగా చూస్తాం" అని గట్టిగా చెప్పారు. పబ్లిక్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాంతిభద్రతలను కాపాడాలని, ప్రజలకు మంచి సర్వీస్ అందించాలని



పోలీసులకు సూచించారు. టెక్నాలజీని వాడుకుంటూ జనాలకు ఇంకా బెటర్ సర్వీసెస్ అందించాలని పోలీసులకు వివరించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా గట్టి చర్యలు తీసుకోవాలని పెద్ద ఆఫీసర్లకు అర్డరేసిండు. రాష్ట్రంలో మావోయిస్టులను ఆల్రెడీ కంప్లీట్‌గా కంట్రోల్ చేశామని.. ఇప్పుడు కొత్తగా వస్తున్న డ్రగ్స్, సైబర్ క్రైమ్స్, రోడ్డు ప్రమాదాల మీద గట్టిగా ఫోకస్ పెట్టాలని పోలీసులకు క్లారిటీ ఇచ్చిండు..

# గోల్నాకలో ఎస్ఐఆర్ ప్రోగ్రామ్ సక్సెస్..

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 6:** గోల్నాక డివిజన్ మారుతి నగర్‌లోని 164, 165, 166, 167 బూత్‌ల పరిధిలో బీఆర్ఎస్ సీనియర్ లీడర్ సురేష్ గౌడ్ అండ్ టీమ్ ఆధ్వర్యంలో "ఎస్ఐఆర్" ప్రోగ్రామ్‌ని గట్టిగనే సక్సెస్ చేసిన్రు.

గల్లీలోని పబ్లిక్‌కి ఓటరు లిస్టు సవరణపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన వాళ్లతో ఎస్ఐఆర్ ఫారాలు నింపి హెల్ప్ చేశారు. ఈ సందర్భంగా లీడర్లు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే తమ టార్గెట్ అని, పబ్లిక్ సమస్యల కోసం బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటదని అన్నరు.. ఈ ప్రోగ్రామ్‌లో బాబు, మధు సూధన్, ఆర్ దేవేందర్, ఎల్.సత్యనారాయణ, పాక ధర్మేందర్, ఆర్ శ్రీనివాస్, భూపతి, బి దేవేందర్, గణేష్, ఉదయ్ కిరణ్, శ్రీకాంత్ పాల్గొని రచ్చ చేసిన్రు..



# నాలుగో రోజూ లాభాల బాటలోనే స్టాక్ మార్కెట్లు



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఇయ్యాల నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. రియాల్టీ, ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో సూచీలు బలంగా స్థిరపడ్డాయి. సోమవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 521.16 పాయింట్లు (0.67 శాతం) పెరిగి 78,285.07 వద్ద ముగిసింది. నిఫ్టీ 159.50 పాయింట్లు (0.66 శాతం) లాభపడి 24,430.35 వద్ద స్థిరపడింది.నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హిందాల్కో, ఓఎన్‌జీసీ షేర్లు అత్యధిక లాభాలు నమోదు చేశాయి. కోటక్ మహీంద్రా, మ్యాక్స్ వెల్త్, కోల్ ఇండియా షేర్లు నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.45 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.75 శాతం పెరిగాయి.రంగాల వారీగా చూస్తే రియాల్టీ సూచీ ఆరు నెలల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. ఆటోమొబైల్ సూచీ నెల రోజుల గరిష్ఠాన్ని తాకగా, ఆయిల్ అండ్ గ్యాస్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ సూచీలు కూడా మంచి లాభాలు నమోదు చేశాయి.

# బీజేపీ నేతలు రాముడి హుండీలోని సొమ్మును కూడా లూటీ చేశారు: పొన్నం ప్రభాకర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:**
అయోధ్య రామ మందిర విరాళాల సేకరణలో కోట్ల రూపాయల భారీ అవినీతి జరిగిందంటూ తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఎదుగుదల కోసం దేవుడిని వాడుకోవడంలో బీజేపీ పరాకాష్ఠకు చేరిందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు తమ స్తోమతకు తగినట్లుగా రామయ్య గుడి కోసం విరాళాలు ఇస్తే, కమలం పార్టీ నేతలు ఆ సొమ్మును కూడా వదలకుండా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు." బీజేపీ నాయకులు శ్రీరాముడి పేరును, అక్షింతలను అడ్డం పెట్టుకుని ఇళ్ల వెంట తిరిగి విరాళాలు వసూలు చేశారు. తీరా చూస్తే ఆ నిధుల్లోనే కోట్లాది రూపాయల అవినీతికి తెరలేపారు. దేవుడి హుండీలోని సొమ్మును సైతం లూటీ చేయడం దేశ ప్రజలందరినీ అవమానించడమే" అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతల అసలు రంగును, వారి అవినీతి అక్రమాలను అక్కడి స్థానిక ప్రజలు ముందే గుర్తించారని... అందుకే అయోధ్య పరిధిలోని లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థిని అక్కడి ఓటర్లు ఓడించి బుద్ధి చెప్పారని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి.. బీజేపీ అధ్యక్షుడు ఫైర్.!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:**
జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బీజేపీ రాష్ట్ర



కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొని శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. అఖండ భారత సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత శ్యామా ప్రసాద్ ముఖర్జీ సేవలను స్మరించుకున్నారు. దేశ సమైక్యత, జాతీయత కోసం ఆయన చేసిన త్యాగాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర రాజకీయాలపై స్పందించిన ఆయన కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం డ్యాం భద్రతపై జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరికలు చేసినప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికీ మరమ్మతులు ప్రారంభించకపోవడం ప్రభుత్వ ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.

# కాళేశ్వరం పాపాన్ని అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలి..

## కేసీఆర్, కేటీఆర్‌లపై పొంగులేటి ఫైర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:** సిద్ధిపేట వేదికగా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి లక్షల కోట్ల రూపాయల నిధులు వచ్చాయి కానీ, పేదవాడికి ఒక సొంత ఇల్లు కట్టించి ఇవ్వడానికి మాత్రం వారికి మనసు రాలేదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది వాళ్లే,




దాన్ని ఓపెన్ చేసింది వాళ్లే, చివరకు అది కూలిపోయింది కూడా వాళ్ల హయాంలోనేనని మంత్రి గుర్తుచేశారు. ఇప్పుడు వాళ్లే కాళేశ్వరం దగ్గరకు పోయి తామేదో చేశామంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రాజెక్టులో నీళ్లు నిల్వ ఉంచితే కింద ఉన్న ప్రాంతమంతా కొట్టుకుపోతుందని ఎన్‌డీఎస్‌ఏ (NDSA) హెచ్చరించినా, బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్న తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.

# ఏనుగు దంతాల కేసు: తన వద్ద 10 దంతాలు, 13 విగ్రహాలు ఉన్నట్లు ప్రకటించిన మోహన్‌లాల్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:**
మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ఏనుగు దంతాల కేసులో కీలక వివరాలు వెల్లడించారు. తన వద్ద 10 ఏనుగు దంతాలు, 13 ఏనుగు దంతాలతో చేసిన విగ్రహాలు ఉన్నట్లు కేరళ అటవీ శాఖకు అధికారికంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వన్యప్రాణి క్షమాభిక్ష పథకం కింద ఆయన ఈ వివరాలను స్వచ్ఛందంగా సమర్పించారు. సరైన పత్రాలు లేని వన్యప్రాణి సంరక్షణ చట్టం పరిధిలోని వస్తువులను చట్టబద్ధం చేసుకునేందుకు ఈ పథకం అవకాశం కల్పిస్తోంది.గతంలో తన వద్ద కేవలం 4 ఏనుగు దంతాలు మాత్రమే ఉన్నాయని ఆయన ప్రకటించారు. అయితే, తాజాగా మరో 6 దంతాలతో పాటు, సుమారు 46 కిలోల బరువున్న 13 దంతపు విగ్రహాల వివరాలను కూడా అందించారు. ఈ విగ్రహాలలో శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, తిరుపతి బాలాజీ వంటి దేవుళ్ల ప్రతిమలు ఉన్నట్లు సమాచారం.2011లో మోహన్‌లాల్ ఇళ్లపై ఆదాయపు పన్ను శాఖ దాడులు చేసినప్పుడు ఈ ఏనుగు దంతాలు బయటపడటంతో వివాదం మొదలైంది. అక్రమంగా వీటిని కలిగి ఉన్నారంటూ అటవీ శాఖ కేసు నమోదు చేసింది. ఈ కేసును ఉపసంహరించుకోవాలన్న ప్రభుత్వ ప్రయత్నాన్ని 2025లో కేరళ హైకోర్టు తోసిపుచ్చింది. వీటిలో కొన్ని వారసత్వంగా, మరికొన్ని బహుమతులుగా వచ్చాయని మోహన్‌లాల్ వాదిస్తూ వస్తున్నారు.

# బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తి.. తీర్పు రిజర్వ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:** పోక్సో కేసులో బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం వాదనలు




ముగిశాయి. బండి భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరుపు న్యాయవాది వాదనలు వినిపించారు. భగీరథ్‌కు బెయిలు మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. ఇరు పక్షాల సుదీర్ఘ వాదనలను విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. బాధితురాల తరుపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. బండి భగీరథ్ తండ్రి కేంద్ర మంత్రిగా ఉన్నారు కాబట్టి కేసుపై ప్రభావం చూపుతుందని కేసు దర్యాప్తు దశలో బెయిల్ మంజూరు చేయొద్దని కోర్టును కోరారు. ఇంకా ఈ కేసులో సాక్షులను విచారణ చేయాల్సి ఉందని బెయిల్‌పై బయటకు వస్తే సాక్షులు స్టేట్మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉందన్నారు. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే ఈ కేసు దర్యాప్తు పారదర్శకంగా జరుగుతుందని వాదించారు.



# ఓ వైపు రైతు మొగులు దిక్కు చూస్తుంటే..

## మరోవైపు లక్ష క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోతున్నాయి : కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:**
హైదరాబాద్‌లోని మల్లాపూర్‌లో జరిగిన 18వ హమాలీ యూనియన్ మహాసభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, హమాలీ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నిన్ననే అందుబాటులో ఉన్న గౌరవ శాసనసభ్యులమందరం కూడా కన్నెపల్లి పంప్‌హౌజ్ దగ్గరకి పోయినం. కాళేశ్వరం ప్రాజెక్టు ఎక్కడనైతే మేడిగడ్డ బ్యారేజ్ ఉందో 10 కిలోమీటర్ల ఇవతలి వైపు కన్నెపల్లి పంప్‌హౌస్ ఉన్నది. నిన్న అక్కడికి పోయి చూసినం.. దేశమంతా, రాష్ట్రమంతటానేమో వర్షాల్లేవు. 33 జిల్లాల్లో 26 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులున్నయ్. వర్షం తక్కువ పడ్డది. రైతు ఆకాశం దిక్కు చూస్తున్నడు. కానీ అక్కడికి పోతే లక్ష క్యూసెక్కుల నీళ్లు కిందికి పోతున్నయన్నారు.



# నీరవ్ మోదీకి ఊహించిన షాక్..

## త్వరలోనే భారత్‌కు అప్పగింత!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:**
భారతదేశంలో జరిగిన వేల కోట్ల రూపాయల పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీని కటకటాల్లోకి నెట్టేందుకు భారత ప్రభుత్వానికి భారీ విజయం దక్కింది. బ్రిటన్ నుంచి తనను భారతదేశానికి అప్పగించడాన్ని సవాల్ చేస్తూ ఆయన పెట్టుకున్న చివరి ఆశల దరఖాస్తు కూడా తిరస్కరణకు గురైంది. ఫ్రాన్స్ కేంద్రంగా పనిచేసే అత్యున్నత సంస్థ 'యూరోపి యన్ కోర్ట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్' నీరవ్ మోదీ దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేసింది. దీంతో ఆయనకు అంతర్జాతీయంగా ఉన్న అన్ని న్యాయ పరమైన రక్షణ దారులు పూర్తిగా మూసుకుపో యాయి.

తనకు మానసిక ఆరోగ్యం సరిగా లేదని, భారత జైళ్లలో సరైన సదుపాయాలు సాకులు చూపుతూ నీరవ్ మోదీ గత కొన్నేళ్లుగా లండన్ కోర్టులలో కాలయాపన చేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలోనే గత ఏప్రిల్‌లో బ్రిటన్ హైకోర్టు సైతం తనను భారత్‌కు అప్పగించకుండా రక్షణ కల్పించాలన్న ఆయన చివరి వినతిని తిరస్కరించింది.

# పహల్గాం ఉగ్రదాడి ఛార్జిషీట్‌లో లష్కర్ ఎ తొయిబా చీఫ్ పేరు- హఫీజ్‌ను నిందితుడిగా చేర్చిన ఎన్ఐఏ



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:**
జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో గతేడాది జరిగిన ఉగ్రదాడి కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ కీలక అడుగు వేసింది. నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా చీఫ్, మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ హఫీజ్ సయీద్‌ను ఈ దాడిలో నిందితుడిగా పేర్కొంది. ఈ మేరకు జమ్మూలోని ప్రత్యేక ఎన్ఐఏ కోర్టులో అనుబంధ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. సయీద్‌ను అతని వ్యక్తిగత హోదాలోనే కాకుండా, లష్కరే తోయిబా ప్రాక్సీ సంస్థ అయిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' అధినేతగా కూడా నిందితుడిగా చేర్చింది.సరిహద్దుల అవతలి నుంచి ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కుట్రలను, ఈ కేసులో హఫీజ్ సయీద్ పాత్రను శాస్త్రీయ, క్షేత్రస్థాయి ఆధారాలతో సహా ఎన్ఐఏ కోర్టుకు సమర్పించింది. హఫీజ్ సయీద్‌పై తో పాటు ఉగ్రవాద నిరోధక చట్టం 1967లోని పలు కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసింది. భారత్‌కు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించడం, సరిహద్దు అవతలి నుంచి ఉగ్రదాడులకు వ్యూహాత్మక కుట్రలు పన్నడం వంటి తీవ్రమైన ఆరోపణలను చార్జ్‌షీట్‌లో మోపింది.



# రామమందిరం ట్రస్ట్‌లో కీలక మార్పులు..

## చంపత్‌రాయ్ స్థానంలో బజరంగ్ బగ్రా

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** అయోధ్య రామమందిరంలో భక్తుల విరాళాల చోరీపై దర్యాప్తు కొనసాగుతున్న వేళ శ్రీ రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ రాజీనామాను సోమవారం ఆమోదించింది. ఆయన స్థానంలో బజరంగ్ బగ్రాకు బాధ్యతలు అప్పగించినట్లు ట్రస్ట్ వర్గాలు తెలిపాయి.దేవాలయ విరాళాల్లో అవినీతి కేసులో దర్యాప్తు వేగం పుంజుకున్న నేపథ్యంలో జూన్ 26న చంపత్‌రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. అంతకుముందు ఆయన డ్రైవర్ రామశంకర్ యాదవ్ అలియాస్ టిన్నూతో పాటు మొత్తం ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా కూడా రాజీనామా చేశారు. అయితే ఇప్పటివరకు చంపత్‌రాయ్ లేదా అనిల్ మిశ్రాపై ఎలాంటి క్రిమినల్ కేసు నమోదు కాలేదు. రామ మందిర ప్రాంగణంలో సోమవారం జరిగిన ట్రస్ట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. చంపత్‌రాయ్ ఆలయ ప్రాంగణంలో ఉన్నప్పటికీ సమావేశానికి హాజరు కాలేదని సమాచారం. 2020లో ట్రస్ట్ ఏర్పడిన తర్వాత ఇది అత్యంత కీలక సమావేశంగా భావిస్తున్నారు.

# ఇజ్రాయెల్‌కు భారత్ అండ..



## నెతన్యాహూ కామెంట్స్‌తో అమెరికా షాక్..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:**
ఇజ్రాయిల్‌కు అత్యంత సన్నిహిత, శక్తివంతమైన మిత్రదేశం అమెరికా కావచ్చు, కానీ అది ఒక్కటి మాత్రమే ఇజ్రాయిల్ మిత్రదేశం కాదని ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ అన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఇజ్రాయిల్ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో ఇజ్రాయిల్‌కు ఎన్నో మంచి మిత్రదేశాలు ఉన్నాయని, భారత్ కూడా ఇందులో ఒకటి అని నెతన్యాహూ పేర్కొన్నారు. ఇరాన్‌తో ట్రంప్ కుదుర్చుకున్న శాంతి ఒప్పందానికి ఇజ్రాయిల్ నేతలు మద్దతు ఇవ్వాలని జేడీవాన్స్ వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజుల తర్వాత నెతన్యాహూ నుంచి ఈ ప్రకటన వచ్చింది. జేడీ వాన్స్ ప్రకటనపై వ్యంగ్యంగా స్పందిస్తూ.. " భారత్ అనే ఒక చిన్న దేశం లాంటి మరికొంత మంది మిత్రులు ఇజ్రాయిల్‌కు ఉన్నారు. అక్కడ 140 కోట్ల మంది ప్రజలు ఉన్నారు. నిజం చెప్పాలంటే అక్కడ మాకు అపారమైన మద్దతు ఉంది" అని నెతన్యాహూ అన్నారు. అమెరికా మాత్రమే ఇజ్రాయిల్‌కు ఏకైక మిత్రదేశమనే వ్యాఖ్యల్ని ఖండించారు. తనకు జేడీ వాన్స్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెబుతూనే, అన్ని విషయాల్లో ఇద్దరి మధ్య ఏకాభిప్రాయం ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. వైట్‌హౌజ్‌లో మాకు లభించిన అత్యంత గొప్ప స్నేహితుడు ట్రంప్ అని నెతన్యాహూ ప్రశంసలు కురిపించారు. ట్రంప్‌తో తమకు ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు.

# జకార్తాలో మోదీకి అరుదైన గౌరవం..

## స్వయంగా వచ్చి ఆహ్వానించిన ఇండోనేషియా అధ్యక్షుడు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఇండోనేషియా రాజధాని జకార్తాకు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన కోసం అక్కడి చేరుకున్న ఆయనకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో స్వయంగా విమానాశ్రయానికి వచ్చి స్వాగతం పలకడం విశేషం. ఇరు దేశాల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలకు ప్రతీకగా ఈ ప్రత్యేక ఆతిథ్యాన్ని భావిస్తున్నారు.భారత ప్రధాని ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానం ఇండోనేషియా గగనతలంలోకి ప్రవేశించిన వెంటనే ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్ చేశాయి. జకార్తా విమానాశ్రయంలో సంప్రదాయ ఇండోనేషియా నృత్య ప్రదర్శనలతో మోదీకి ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ పర్యటనలో మోదీ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో ద్వైపాక్షిక



చర్చలు జరపనున్నారు. భారత్-ఇండోనేషియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం, వాణిజ్యం, రక్షణ, సముద్ర భద్రత, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించడంపై ఇరువురు నేతలు చర్చించనున్నా..

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# అక్కినేని నాగార్జున 'కింగ్-100'లో ఊహించని ట్విస్ట్.. పవర్‌ఫుల్ విలన్‌గా స్టార్ నటి!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6:** టాలీవుడ్ స్టార్ హీరో అక్కినేని నాగార్జున కెరీర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మైల్‌స్టోన్ మూవీ 'కింగ్ 100'. అయితే ఈ చిత్రంలో టాలెంటెడ్ బ్యూటీ ఐశ్వర్య రాజేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రా. కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో ఈ మైల్‌స్టోన్ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో టబు, సుస్మితా భట్, కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే గతంలో నాగార్జున, టబు కాంబినేషన్‌లో వచ్చిన 'నిన్నే పెళ్లాడుతా' లాంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఇండస్ట్రీ హిట్స్‌గా నిలిచాయి. వీరిద్దరూ చివరిసారిగా 'ఆవిడా మా ఆవిడే' అనే అవుట్ అండ్ అవుట్ కామెడీ సినిమాలో కలిసి నటించారు. ఆ సినిమా కూడా ప్రేక్షకులను బాగానే అలరించింది. చాలా కాలం తర్వాత ఈ సూపర్ హిట్ జంట మళ్లీ కలిసి నటిస్తుండటంతో, వెండితెరపై పాత రోజుల్లాంటి లవ్ మ్యాజిక్ రిపీట్ అవుతుందని ఫ్యాన్స్ అందరూ ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన పలు వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.








**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6:** సోషల్ మీడియాలో అదితి బుధతోకిని బాలీవుడ్ నటి దిశా పట్నీతో పోలుస్తున్నారు. ఎందుకంటే అదితి లుక్స్, స్టైల్ మరియు ఆమె ఫిగర్ దిశా పటానీకి కొంత వరకు సరిపోతాయి. ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో అదిరిపోయే ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఈ ఫొటోలు తరచు వైరల్ అవుతుంటాయి

## సోషల్ మీడియాలో అదితి అరాచకం.. అర్ధనగ్న అందాలతో షేక్ చేస్తోన్న నేపాలీ భామ..



## చీరకట్టులో మెరిపిస్తూ.. అందాలు ఆరబోస్తూ..

### పాయల్ రాధాకృష్ణ పరువాలు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6:** హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ తాజాగా ఇలా మెరిసేటి చీరకట్టులో తన అందాలు ఆరబోస్తూ అలరిస్తుంది.



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6:** 'బాహుబలి- ది బిగినింగ్' సినిమాలో 'మనోహరి' పాట ఎంత పెద్ద హిట్టో తెలిసిందే. ఆ పాటలో వయ్యారాలు పోతూ.. కుర్రకారుకు మతిపోయేలా డ్యాన్స్ చేసిన నటి నోరా ఫతేహి. తెలుగులో ఈ భామ 'టెంపర్' 'కిక్2', 'లోఫర్', 'ఊపిరి' చిత్రాల్లో ఐటమ్ నంబర్స్‌కు డ్యాన్స్‌లు చేసింది. ఇటూ తెలుగులో చేస్తూనే అటూ హిందీలో కూడా ఇరగదీస్తోంది. అందులో భాగంగా.. సల్మాన్ ఖాన్ 'భారత్' సినిమాలో కనిపించింది. ఇప్పడిలో సోషల్ మీడియాల్ ఇలా ఫోటోలు షేర్ చేస్తూ సందడి చేస్తోంది.

## నోరా ఫతేహి అదిరే అందాలు.. చూస్తే కేక పెట్టాల్సిందే..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6:** టాలీవుడ్ హీరోయిన్ సోనాల్ చౌహాన్. తన అందంతో ఎంతో క్రేజ్ సంపాదించుకుంది. ఈ అమ్మడు సోషల్ మీడియాలో తెగ యాక్టీవ్‌గా ఉంటుంది.


## సోనాల్ చౌహాన్ లేటెస్ట్ ఫోటో షూట్..

### బాలయ్య భామ అందాలకు ఫ్యాన్స్ ఫిదా..

## మనవడి మరణం తట్టుకోలేక ఆగిన తాత గుండె..

# ఈ కుటుంబ కథ తెలిస్తే కన్నీళ్లే..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:**
దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన పూణే కేతన్ అగర్వాల్ హత్య కేసు ఆ కుటుంబంలో తీరని ఆవేదనను మిగిల్చింది. కాబోయే భార్య చేసిన ఘోరానికి బలైన కేతన్ మరణాన్ని తట్టుకోలేక, తీవ్ర మనోవేదనతో అతని తాత దేవీచంద్ అగర్వాల్ శనివారం సాయంత్రం పుణెలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఒకే నెలలో ఇద్దరు కుటుంబ సభ్యులను కోల్పోవడంతో అగర్వాల్ కుటుంబం కోలుకోలేని విషాదంలో మునిగిపోయింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. జూన్ 18న లోహగడ్ కోట పైనుంచి లోయలోకి నెట్టేసి కేతన్‌ను అతని కాబోయే భార్య సియా గోయల్, ప్రియుడు చేతన్ చౌదరితో కలిసి అత్యంత కిరాతకంగా హత్య చేసింది. ఈ దారుణం జరిగిన రోజు నుంచే తాత దేవీచంద్ తీవ్రమైన మానసిక షాక్‌లోకి వెళ్లిపోయారు. కళ్లముందే ఎదిగిన మనవడి జ్ఞాపకాలతోనే రోజులు గడిపిన ఆయన ఆరోగ్యం క్రమంగా క్షీణించింది. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను ఆస్పత్రిలో చేర్పించినప్పటికీ, ఫలితం లేకుండా పోయింది. జూన్ 27న కేతన్‌కు న్యాయం చేయాలని కోరుతూ పూణేలో నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో వృద్ధాప్యాన్ని సైతం లెక్కచేయకుండా దేవీచంద్ పాల్గొన్నారు. "ఎన్నేళ్లుగానో నమ్మిన వారే మా వెన్నుపోటు పొడిచారు. నా మనవడి ప్రాణాలు తీశారు. మాకు న్యాయం జరగాలి" అంటూ ఆనాడు ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. కేసులో ఉన్న ప్రతి ఒక్కరిపై నిష్పక్షపాత విచారణ జరిపి, దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలని చనిపోయే వరకు ఆయన తపించారు.






**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:**
వివాహేతర సంబంధం కోసం కట్టుకున్న మొగుడినే ఓ భార్య దారుణంగా ఖతం చేసిన ఘోరమైన సంఘటన నిజామాబాద్ జిల్లాలో వెలుగు చూసింది.

శివారు ప్రాంతంలో ఉండే ప్రశాంత్, సంధ్య మొగుడు పెండ్లాలు.

అయితే సంధ్యకు ఇంకొకడితో లఫంగి నడుస్త రోజు ఇంట్లో లొల్లి అవుతుండేది. ఎట్లైనా మొగుడి పీడ వదిలించుకోవాలని సంధ్య పక్కా స్కెచ్ వేసింది. ప్లాన్ ప్రకారం మొగుడికి ఫుల్‌గా మందు తాగి, మత్తులోకి జారగానే తన ప్రియుడిని ఇంటికి పిలిపించుకుంది. ఇద్దరు కలిసి ప్రశాంత్‌ను బిల్డింగ్ పైనుంచి కిందికి తోసేశారు. కింది పడ్డాక కూడా ప్రశాంత్ ఊపిరి పీల్చుకోవడం చూసిన సంధ్య.. ఎట్లైనా చంపాలనే కసితో బాత్‌రూమ్‌లో ఉన్న హార్పిక్ లిక్విడ్‌ను సిరంజితో నేరుగా అతని నరాల్లోకి ఎక్కించింది. ఆ విషం ఒంట్లోకి పాకడంతో ప్రశాంత్ తల్లడిల్లిపోయి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ప్రశాంత్ కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చి, ఆ కిలాడీ పెండ్లాను, ఆమె ప్రియుడిని లోపల పడేశారు. ఈ ఘోరం చూసి జనాలు ముక్కున వేలేసుకుంటున్నారు.

## "బారాత్‌లో వరుడి


# ఓవరాక్షన్..

### పిల్లను దించేసి ప్యాకప్ చెప్పిన మామ!"

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:**
హుషారుగా సాగుతున్న పెళ్లి బారాత్‌లో వరుడి ఓవరాక్షన్ ఒక పెళ్లిని పెటాకులు చేసింది. ఏపీలోని ప్రకాశం జిల్లా (మార్కాపురం ఏరియా)లో జరిగిన ఈ 'కిర్రాక్' ముచ్చటగా మూడు ముక్కల్లో మీకోసం..చిన్నగానిపల్లి గాడికి, తురిమెళ్ల పిల్లలకి పెళ్లి సెట్ అయింది. శనివారం రాత్రి బారాత్ మొదలైంది. డిజె గిర్ర గిర్ర తిరుగుతోంది, దోస్తులు ఊపుడు అందుకొన్నారు. వధువు కూడా ముచ్చటపడి రెండు స్టెప్పులు వేద్దామని రెడీ అయింది. అంతే..



వరదుడికి ఎక్కడో కాలింది! "నేను డ్యాన్స్ చేయను, నిన్ను కూడా చెయ్యనియ్యను" అంటూ అందరి ముందు పిల్లను పిచ్చపిచ్చగా అరిచి మందలించాడు. ఇంకా పెళ్లే కాలేదు, అప్పుడే ఇంత ఈగోనా? అని వధువు తండ్రికి మండుకొచ్చింది. "నీ పెళ్లి వద్దు.. ఏం వద్దు" అంటూ బారాత్ బండి మీదికెళ్ళి కూతురిని కిందికి దించేసి, రాత్రికి రాత్రే ప్యాకప్ చెప్పి ఊరికి తిరుగుపయనమయ్యాడు. ఆఖరికి పెద్దమనుషులు పంచాయితీ పెట్టి కట్నకానుకల ముచ్చట అక్కడికక్కడే సెటిల్ చేశారు. కానీ లక్షలు ఖర్చు పెట్టి పెళ్లి పీటల దాకా తెచ్చిన పెళ్లి, కొడుకు నోటి దురద వల్ల ఆగిపోవడంతో వరుడి తరపు వాళ్లు ఇప్పుడు తలలు పట్టుకుని ఏడుస్తున్నారు.



## సంధ్య థియేటర్ కేసు: విచారణకు

# హాజరైన అల్లు అర్జున్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6:**
టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన నిందితుడిగా ఉన్న సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు విచారణ సోమవారం నాంపల్లి కోర్టులో జరిగింది. ప్రస్తుతం షూటింగ్ నిమిత్తం ముంబైలో ఉన్న కారణంగా, అల్లు అర్జున్ ఈ విచారణకు కోర్టు అనుమతితో వర్చువల్ (ఆన్లైన్)గా హాజర య్యారు. గత వాయిదా సమయంలో వ్యక్తిగత హాజరు నుండి మినహాయింపు కోరగా, న్యాయ స్థానం నేడు ఆయనను వర్చువల్‌గా విచారణలో పాల్గొనేందుకు అనుమతించింది.

ఈ కేసులో చిక్కడపల్లి పోలీసులు దాఖలు చేసిన ఛార్జ్ షీట్‌కు సంబంధించి కీలక ప్రక్రియ నేడు పూర్తయింది. ఈ కేసులో అల్లు అర్జున్ (ఏ11)తో పాటు మొత్తం 23 మందిని నిందితులుగా చేర్చిన సంగతి తెలిసిందే. కోర్టు విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిందితులందరికీ దాదాపు 500 పేజీల భారీ ఛార్జిషీట్ నకళ్లను (కాపీలను) అధికారికంగా అందజేశారు. ఛార్జిషీట్ కాపీల పంపిణీ అనంతరం న్యాయస్థానం కేసు తదుపరి విచారణను ఈ నెల 29వ తేదీకి (జూలై 29) వాయిదా వేసింది. 2024 డిసెంబర్ 4న ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్లో 'పుష్ప - 2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా హీరో అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు.

ఆ సమయంలో జరిగిన ఘోర తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోగా, ఆమె కుమారుడు శ్రీతేజ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు థియేటర్ యాజమాన్యం, అల్లు అర్జున్ సహా 23 మందిపై ఛార్జిషీట్ దాఖలు చేశారు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396